విద్యుత్ భద్రతా వారోత్సవాలు షురూ..

- 1 నుంచి 7 వరకు అవగాహన సదస్సులు
- ట్రాన్స్‌కో డీఈ లక్ష్మీనారాయణరెడ్డి వెల్లడి

మాట్లాడుతున్న లక్ష్మీనారాయణరెడ్డి

జనగామ, మే 1 (నమస్తే తెలంగాణ) : విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 1 నుంచి 7వ తేదీ వరకు విద్యుత్ అధికారులు, ఉద్యోగులతో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ లక్ష్మీ నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం రఘునాథపల్లిలో భద్రత వారోత్సవసభ నిర్వహించగా, విద్యుత్ సిబ్బంది, రైతులు, వినియోగదారులు, అధికారులు పాల్గొన్నారు. వాల్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేసి వినియోదారులు, సిబ్బందికి విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలకుతోడు అకాల వర్షాలతో ఈదురుగాలులకు తీగలు తెగిపోవడం, సాగడం, స్తంభాలు విరగడం, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోవడం, ఎర్తింగ్ విఫలం కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంత వినియోగదారులు భద్రతా సూచనలను పాటించి ప్రమాదాల నుంచి రక్షణ పొందాలని ఆయన సూచించారు. వర్షాలు కురిసినప్పుడు మోటర్లను తాకవద్దని, తడిసిన స్తంభాల స్టే వైరు, సపోర్టు వైరు, వేలాడుతున్న కరెంటు తీగలు, లైన్లకు చెట్ల కొమ్మలు తాకి మంటలు లేస్తే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అనధికారికంగా ఫ్యూజులు మార్చడం, కాలిన తీగలను సరి చేయడం ప్రమాదకరమని తెలిపారు. ఇంటి వరండాలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కు దగ్గరలో జీఐ వైరును దండెముగా కట్టి తడి బట్టలను ఆరవేయొద్దన్నారు. రైతులు తమ వ్యవసాయ అవసరాల కోసం పంపు సెట్లను వినియోగించే క్రమంలో కరెంటు మోటర్లు, పైపులు ఏమరుపాటుతో తాకవద్దని కోరారు. ఈ నెల 2న జనగామ మండలం, 3న దేవరుప్పుల, 4న బచ్చన్నపేట, 6న లింగాలఘనపురం, 7న తరిగొప్పుల, నర్మెట్ట మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. సదస్సులో సీనియర్ అకౌంట్ ఆఫీసర్ జయరాజు, ఏడీ మనోహర్ పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఏసీపీ

కడవెండిలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ నర్సయ్య

దేవరుప్పుల, మే 1: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి బుధవారం మండలంలో పర్యటించారు. నీర్మాల, పెదమడూరు, కడవెండి, దేవరుప్పుల, మాధాపురం పడమటి తండా, కోలుకొండ, అప్పిరెడ్డిపల్లి, చినమడూరు, బంజర, సింగరాజుపల్లి, ధర్మగడ్డ తండా, ధరావత్ తండాలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోలీసు బందోబస్తు, వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చెన్నకేశవులు పాల్గొన్నారు

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి

పాలకుర్తి. మే 1: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని దర్ధేపల్లి, గూడెల్ల గూడెంలోని పోలింగ్ బూత్‌లను బుధవారం సీఐ గట్ల మహేందర్‌రెడ్డి పరిశీలించారు. సైకిల్‌పై వెళ్లిన ఆయన స్థానికులతో మాట్లాడారు. ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్నందున ప్రజలు ఎన్నిక కమిషన్ నిబంధనలు పాటించాలని కోరారు. ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రలోభాలకు గురికావొద్దని, దీనిపై ఎవరైనా ఒత్తిడి చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎస్సై సాయిప్రసన్నకుమార్, కొడకండ్ల ఎస్సై శ్రావణ్, ఉన్నారు.

'అలుపెరుగని పోరాటం' ఆవిష్కరణ

జనగామ చౌరస్తా, మే 1 : తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టీపీఎస్‌కే)ఆధ్వర్యంలో 'అలుపెరుగని పోరాటం' (నాటి ఎమర్జెన్సీ నుంచి నేటిదాకా) పుస్తకావిష్కరణ జనగామలో మంగళవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి రాజకీయ విశ్లేషకుడు ఎండీ అబ్బాస్ హాజరై మాట్లాడారు. పుస్తక రచయిత ప్రబీర్ పుర్కాయస్థ వృత్తిరీత్యా సాంకేతిక నిపుణుడు, ప్రవృత్తిరీత్యా గొప్ప రాజకీయ వేత్త అని తెలిపారు. గతేడాది అక్టోబర్‌లో ఉపా చట్టం కింద ప్రబీర్‌ను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టిందన్నారు.సాంబరాజు యాదగిరి అధ్యక్ష తన జరిగిన సభలో ప్రముఖ వైద్యుడు, రిటైర్డ్ కర్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిట్టల కుమార్, అడ్వకేట్ జ్యోత్స్న, వాసు నాయక్, పెట్లోజు సోమేశ్వరాచారి, జీ కృష్ణ, జగదీశ్వరి, కన్నారపు పరశురాములు, భాస్కర్, వసంత, ఉపేందర్, బక్క కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.

NTW-323227

WANTED TEACHERS

jobs Apply Now!

★ Wanted Teachers To teach all subjects from Nursery to 10th class freshers can also apply. Contact: KIWI PUBLIC SCHOOL Kareemabad Warangal. Cell: 9849795066

NTW-000

CHANGE OF NAME

★ I, the undersigned KUNDURU VISHNU REDDY (New Name), previously called KUNDURU VISHNU (Old Name), and R/o H.No. 1-8-501, Near Ekashila Park, Balasamudram, Hanumakonda District - 506 001 T.S., India, and solemnly declare.

NTW-000

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899

NT-311845

బిజినెస్ ఆఫర్

★రూ. 1 లక్ష నుండి 3 లక్షలు వరకు పెట్టుబడి పెట్టువారు సంప్రదించండి. మాది వెజ్, నాన్ వెజ్ వ్యాపారం. వరంగల్, హన్మకొండ, ఖాజీపేట, స్టేషన్‌ఘన్‌పూర్‌లో షాప్స్ ఏర్పాటు కొరకు ఇన్వెస్టర్లు లేదా పార్ట్‌నర్స్ సంప్ర: సెల్: 8143909459.

NTW-000

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565

జనగామలో మేడే వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

దేవరుప్పులలో జెండావిష్కరిస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మేడే సంబురాలు

పాలకుర్తిలో మేడే జెండాను ఎగురవేస్తున్న నాయకులు

కదం తొక్కిన కార్మిక లోకం

- జిల్లాలో ఘనంగా మేడే వేడుకలు
- కార్మిక సంఘాల నేతృత్వంలో ర్యాలీలు

ఆలింపూర్‌లో జెండా ఎగురవేస్తున్న నాయకులు

కోమల్లలో మేడే సంబురాల్లో నాయకులు

జనగామ చౌరస్తా, మే 1 : ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే వేడుకలు బుధవారం జిల్లాలో ఘనంగా జరిగాయి. కార్మిక, కర్షక వర్గాలు కదంతొక్కుతూ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినదించారు. జిల్లా కేంద్రంలో సీపీఐ, సీపీఎం పార్టీల నాయకులతోపాటు హమాలీ, సెంట్రింగ్, పెయింటింగ్, వెల్డింగ్, ఆటో డ్రైవర్స్ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్, బీఆర్ఎస్‌కేవీ నాయకులు అరుణ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జేరుపోతుల కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలోని మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. దేశంలో 8 గంటల పని విధానం అమలు కోసం పోరాడి నేలకొరిగిన అమరుల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం కాలరాస్తున్నదని తెలిపారు. దీనిపై ఉద్యమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, గుండెల్లి రాజు, బుడిగ వీరస్వామి, చామకూర యాకూబ్, కేమిడి మల్లయ్య, ఆది సాయన్న, నాగరాజు, శంకర్, శ్రీనివాస్, రాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, బూడిద గోపి, జోగు ప్రకాశ్, సుంచు విజేందర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్, సత్యపాల్, దస్తగిరి, వెంకటమల్లయ్య, ఉపేందర్, కల్యాణి, శివలింగం, బునాద్రి, వెంకటేశ్, రజిత, వెంకటేశ్, శంకర్, బ్లెస్సింగ్‌టన్, మల్లేశ్, అంజయ్య, ప్రశాంత్, శ్రీను, మునీర్, నర్సింహులు, సుధాకర్, వినోద్, గౌసియా, నజియా, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు నల్ల మల్లయ్య, ఉస్మాన్, ఆత్మకూరి కిషన్, ఫయాజ్, కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : జనగామ మండలంలోని పలు గ్రామాల్లో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు ఎర్రజెండాలను ఎగురవేశారు. ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. శామీర్‌పేటలో ఎంపీపీ మేకల కలింగరాజు మాట్లాడుతూ కార్మికుల హక్కుల అమలు కోసం పోరాటం చేయాలని కోరారు.

నర్మెటలో..

నర్మెట : మండల వ్యాప్తంగా వివిధ కార్మిక సంఘాల నాయకులు మేడే జెండాను ఎగురవేశారు. నర్మెట, వెల్దండ, మచ్చుపహాడ్, హన్మంతాపూర్, గండిరామవరం, అమ్మాపురం, కన్నెబోయినగూడెం, బొమ్మకూర్ గ్రామాల్లో ఎర్రజెండాలను ఆవిష్కరించారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలంలోని ఆలింపూర్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పాకాల కొమురయ్య జెండాను ఎగురవేశారు. సీపీఐ, సీపీఎం మండల బాధ్యులు బంటు పాండు, బెల్లంకొండ వెంకటేశ్, పర్వతం నర్సింహులు, ప్రతాప్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుద్దాల యాదగిరి, ఆశోక్, రవీందర్‌రెడ్డి, అన్నెబోయిన రాజు, శ్రీనివాస్, ఎల్లయ్య, సుధాకర్, జనార్దన్, బాలరాజు, కొమురయ్య, రమేశ్, ఎల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడిగా పాకాల కొమురయ్య, గౌరవాధ్యక్షుడిగా, గందమల్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా పారుపల్లి కిష్టయ్య, కోశాధికారిగా పాకాల మంకి నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా పాకాల యాదగిరి, సలహాదారులుగా పాకాల కరుణాకర్, గందమల్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండల కేంద్రంతో అన్ని గ్రామాల్లో సీపీఎం, సీపీఐ పార్టీలతో పాటు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. అరుణ పతాకాలను ఆవిష్కరించిన అనంతరం నాయకులు ఎనిమిది గంటల పని కోసం అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు నిర్వహించిన సమ్మె ఫలితంగా హక్కులు లభించాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొదల నాగరాజు, కావటి యాదగిరి, మైలారం వెంకటేశ్వర్లు, బంద రవీందర్, గంగాపురం మహేందర్ పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేశ్, సీపీఐ జిల్లా నాయకుడు బిళ్ల తిరుపతిరెడ్డి నేతృత్వంలో మేడే జెండాలను ఎగురవేశారు. అప్పిరెడ్డిపల్లిలో పద్మశ్రీ గడ్డం సమ్మయ్య జెండాను ఎగురవేశారు. నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకుల విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నీర్మాల, రామరాజుపల్లి, నీర్మాల, దేవరుప్పుల, పెదమడూరు, చినమడూరు, కడవెండి, సింగరాజుపల్లి, ధర్మాపురం,మన్‌పహాడ్, కోలుకొండలో మేడే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో రాపాక రంగయ్య, బస్వ రాంచందర్, వెంకన్న, జాటోత్ తూమ, కున్సోత్ తూమానాయక్, గడ్డం యాదగిరి,వెంకటరెడ్డి, కాసర్ల యాదిరెడ్డి, ఐలయ్య పాల్గొన్నారు.

తరిగొప్పలలో...

తరిగొప్పుల : మండల కేంద్రంలో బుధవారం హమాలీ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. అరుణ పతాకాలను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతల బుచ్చయ్య, పాండ్యాల అంజయ్య, యాటెల్లి శ్రీనివాస్, ఖాతా యోహన్, చింతల రాజు, చింతల మహేందర్, మర్రి రవి, గట్టయ్య పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : సీపీఐ, సీపీఎం పార్టీలతోపాటు భవన నిర్మాణ కార్మిక సంఘాల అధ్వర్యంలో బుధవారం మండలంలో మేడే వేడుకలు నిర్వహించారు. లింగాలఘనపురం, కళ్లెం, వడిచర్ల, నవాబుపేట , జీడికల్, సిరిపురం, నెల్లుట్ల, కుందారం, వనపర్తిలో ఎర్ర జెండాలను ఎగురవేసిన నాయకులు మేడే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు కోడిగుడ్ల యాదగిరి, చందన జనార్దన్, ఆంజనేయులు, సుధాకర్, శ్రీనివాస్, సమ్మయ్య, గోసంగి శంకరయ్య పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మండల కేంద్రంలోని బస్టాండు సమీపంలో, శివునిపల్లి, కొత్తపల్లి, తాటికొండ, కోమటిగూడం, రంగరాయగూడెం, అక్కపల్లిగూడెం, సముద్రాలతోపాటు పలు గ్రామాల్లో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి మునిగల రమేశ్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికులు పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొడపాక యాకయ్య, నాయకులు చిలుముల భాస్కర్, మంద మహేందర్, వంగపండ్ల సోమయ్య, వెంకటనర్సు, రాంబాబు, రంజిత్, బీ సురేశ్, జీడి సాగర్, దైద సామెల్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మండల కేంద్రంతోపాటు గూడూరు, బమ్మెర, ఈరవెన్ను, కోతులబాద్, తిరుమలగిరి, దర్ధేపల్లి, మంచిప్పుల, వల్మీడిలో సీపీఎం, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అరుణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమసత్యం, ఇంద్రారెడ్డి, తోట రాజు, బెల్లి సంపత్, కొమురయ్య, మామిడాల సోమయ్య, ఏనుగతల వెంకన్న ,అంబటి సోమయ్య ,గాదపాక కుమార్, కుక్కల సోమన్న, పరంజ్యోతి, వెన్నరాజ్‌కుమార్ , సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా ఇన్‌చార్జి అనంతోజు రజిత, జీడి సోమయ్య, జీ సాంబయ్య పాల్గొన్నారు.

కేంద్రంలోని మోదీ విధానాలపై ఉద్యమించాలి

- ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి
- సీపీఎం రాష్ట్ర నేత అబ్బాస్

జనగామలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

జనగామ, మే 1 (నమస్తే తెలంగాణ) : కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రంలోని మోదీ ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో అరుణ పతాకాన్ని వారు ఆవిష్కరించారు. నెహ్రూపార్క్, ఏసీరెడ్డి నగర్, ఐలమ్మ నగర్, తహసీల్దార్ కార్యాలయం, గిర్నిగడ్డ, బస్టాండ్ రాస్తా, అంబేద్కర్ నగర్, ధర్మకంచ, లేబర్ అడ్డా, మైనార్టీ కాలనీ, ఏ.సి.రెడ్డి స్మారక కేంద్రం, గ్రేయిన్ మార్కెట్ ఆవరణలో మేడే జెండాలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. అబ్బాస్ మాట్లాడుతూ ప్రధాని మోదీ కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడించాలని ఆయన కార్మిక సంఘాలను కోరారు.

జిల్లా ఆటో డ్రైవర్స్ ఆధ్వర్యంలో..

ఆటో డ్రైవర్స్ యూనియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మేడే నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద సంఘం జిల్లా అధ్యక్షులు జేరుపోతుల కుమార్ జెండావిష్కరించారు. యూనియన్ జనగామ మండల అధ్యక్షులు నామాల నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఉస్మాన్, ఉపాధ్యక్షులు ఆత్మకూరి కిషన్, ఫయాజ్, చీర కుమార్, కొల్లూరి భాస్కర్, లింగాలఘనపురం మండల అధ్యక్షుడు నల్ల మల్లయ్య పాల్గొన్నారు. మరోవైపు బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వేముల నర్సింగం మేడే వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షుటు మల్లిగారి రాజు, ప్రధాన కార్యదర్శి తిప్పారపు ప్రసాద్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్, మే 1 : వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మారేపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కోరారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో సమావేశాలు నిర్వహించారు. రాజయ్య మాట్లాడుతూ కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరి తన కూతురు కావ్యను ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిపారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించేందుకు కార్యకర్తలంతా సన్నద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గఢ్ మండలాల మాజీ మండల అధ్యక్షులు అక్కనపల్లి బాలరాజు, మహేందర్ రెడ్డి, మండల ప్రచార కోఆర్డినేటర్ ఇనుగాల నర్సింహారెడ్డి, నాయకులు ఆకుల కుమార్, పొన్న రంజిత్‌కుమార్, పొన్నం శ్రీనివాస్, మారేపల్లి ప్రసాద్, ఆకారపు అశోక్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

బచ్చన్నపేట, మే 1 : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం పంచాయతీ కార్యదర్శులు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. బచ్చన్నపేట, కేశిరెడ్డిపల్లి, కొన్నె , పడమటిశేశ్వాపూర్, బోనకొల్లూరు తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అనిల్‌రాజ్, ఉపేందర్, నరేశ్, సతీశ్‌రెడ్డి కేంద్రాలకు వెళ్లి రిజిస్టర్లు పరిశీలించారు. పిల్లల హాజరుశాతం, స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బోడిగం వనజ, అంజుమ్ , విజయలక్ష్మి, ఉషా, విజయ, పద్మ పాల్గొన్నారు.

ప్రజలను మోసగించిన కాంగ్రెస్‌ను ఓడించాలి

సమావేశంలో మాట్లాడుతున్న రామోజీ

కొడకండ్ల, మే 1 : ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక మోసం చేసిన కాంగ్రెస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు రావడంతో ఆగస్టు 15లోగా రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేస్తామంటున్న సీఎం రేవంత్‌రెడ్డి మాటలను ప్రజలు నమ్మడంలేదన్నారు. అన్నారు. అవకాశవాదంతో కొందరు బీఆర్ఎస్ వీడినా ప్రజలు పార్టీ వెంటే ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ పేరం రాము, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, సొసైటి వైస్ చైర్మన్ మేటి సోమరాములు, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్ రావు, నాయకులు బాకీ ప్రేమ్‌కుమార్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కైరోజు సత్యనారాయణ, నాయకులు జక్కుల విజయమ్మ, దేశగాని సతీశ్, సయ్యద్ బాబర్, మసురం వెంకటనారాయణ, కుంచం హరీశ్, దీకొండ రమేశ్, మహేష్, శోభన్, రణధీర్, మధు పాల్గొన్నారు.

బాధితురాలికి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పరామర్శ

దేవరుప్పుల, మే 1: మండలంలోని సీతారాంపురానికి చెందిన కాంగ్రెస్ మండల కార్యాలయ ఇన్‌చార్జి కాంటారి హరీశ్ తల్లి సోనాబాయ్ కంటి సమస్యతో బాధ పడుతుండగా బుధవారం ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పరామర్శించారు. సోనాబాయ్‌కి ఆర్థిక సాయం అందించి తానున్నానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం, మాజీ అధ్యక్షుడు ఉప్పల సురేశ్‌బాబు, నాయకులు కాసారపు ధర్మారెడ్డి,తోటకూరి పాండు కృష్ణ, ఓడపల్లి రవీందర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుమలు నాగరాజు, సీతారాంపురం మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేశ్, గ్రామ అధ్యక్షుడు రతన్, బోనగిరి యాకన్న, పులిగిల్ల వెంకన్న, రెడ్డిరాజుల యాకన్న, మాలతి, సావిత్రి పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ నోటి దురుసుపై నిరసన

జనగామలో పారిశుధ్య కార్మికుల ఆందోళన

జనగామలో మున్సిపల్ కమిషనర్‌ను నిలబీస్తున్న కార్మిక సంఘాల నాయకులు

జనగామ, మే 1 (నమస్తే తెలంగాణ) : ఓ వైపు కార్మిక దినోత్సవం జరుగుతుంటే.. మరోవైపు జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పారిశుధ్య కార్మికులను అవమానించేలా నోటి దురుసుగా మాట్లాడారు. మేడే సందర్భంగా బుధవారం విధులకు రాలేమని, తప్పనిసరైతే సాయంత్రం 3 గంటలకు హాజరవుతామని చెప్పగా, ఆట్టైంలో మీరు తాగి ఉంటారు అని కార్మికులను తాగుబోతులుగా చిత్రీకరించారు. పైగా ఆదేశాలు పాటించకుంటే విధుల్లోంచి తొలగించి కొత్త వారిని పెట్టుకొని పనిచేయించుకుంటా అంటూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులను హెచ్చరించడంతో కార్మిక సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేసి మున్సిపల్ కమిషనర్‌ను నిలదీశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం రోజే కార్మికుల హక్కులను కాలరాసేలా మాట్లాడిన మున్సిపల్ కమినర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన ఛాంబర్ వద్ద కార్మికులు ఆందోళనకు దిగారు. మేడే రోజు విధులకు రాలేమని కార్మికులు చెబితే ఎన్నికలు ఉన్నాయి కాబట్టి కచ్చితంగా రావాల్సిందేనని కమిషనర్ హుకుం జారీ చేశారు. దీనిపై కార్మిక సంఘాల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ కమిషనర్‌కు ఫోన్ చేసి అడిగినందుకు వారిపై కూడా దురుసుగా ప్రవర్తించారు. దీంతో కమిషనర్ ఛాంబర్‌లోకి దుసుకెళ్లి ఆయనను నిలదీశారు. ఎన్నికల విధుల పేరిట తమ హక్కులను కాలరాస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న కమిషనర్‌పై చర్య తీసుకోవాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

జనగామలో మాట్లాడుతున్న షేక్‌రిజ